# తలసేమియాతో పసి బాల్యం...



# బలిపీఠం ఎక్కొద్దు..

## శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి ఆకాంక్ష

- నెత్తుటి యుద్ధం చేస్తున్న చిన్నారులకు ఊపిరి పోదాం...
- తల సేమియా బాధితులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత...
- శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6న మెగా రక్తదాన శిబిరం..
- రక్తదాన శిబిరానికి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చిన శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



నిత్యం నెత్తుటి యుద్ధం చేస్తున్న చిన్నారులకు సకాలంలో రక్తం అందించి ఆదుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి ఓ ప్రకటనలో తెలిపారు ఈ నెల 6న తన పుట్టినరోజు సందర్భంగా తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరాన్ని ఖమ్మం వీడియెస్ కాలనీ లోని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రక్తదాన శిబిరం 6న ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నదాన్నారు.నేడు తల సేమియా వ్యాధితో అనేకమంది ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. తల సేమియా వ్యాధికి చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గం అన్నారు. ప్రతి ఒక్కరు విధిగా తమ పిల్లలు తల సేమియా బారిన పడకుండా కాపాడు కోవాలన్నారు. తల సేమియా వ్యాధి గ్రస్తులకు ప్రతి 20 రోజులకు ఒకసారి రక్తం అందించాల్సి ఉంటుందని అలా చేయకపోతే వారి ప్రాణాలకే ముప్పు వాటిల్లు తుందన్నారు. కావున నా పుట్టినరోజున తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం నిర్వహించి రక్తం అందించడం కంటే మహత్రకార్యం కంటే మరొకటి ఉండదని ఆశాభావం వ్యక్తం చేశారు.మేము నిర్వహించే రక్తదాన శిబిరంలో సుమారు 500 యూనిట్లు అందించాలని దృఢ సంకల్పంతో పనిచేస్తున్నా మన్నారు. అందరూ విధిగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6న జరిగే రక్తదాన శిబిరానికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా పేర్కొన్నారు.



### తలసేమియా ఒక జన్యుపరమైన వ్యాధి..వి.రవి

తలసేమియా ఒక జన్యు సంబంధమైన వ్యాధి. ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఉండే ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి నిలిచిపోవడాన్ని 'తలసేమియా' వ్యాధి అంటారు. బిడ్డకు జన్మనిచ్చే వారి వల్లే ఈ ప్రాణాంతక వ్యాధి సంక్రమిస్తుంది. దీనిద్వారా జన్యువాహకులైన తల్లిదండ్రులకు (తలసేమియా మైనర్) జన్మించే బిడ్డల్లో పాతిక శాతం మంది పుట్టకతోనే వ్యాధిగ్రస్తులయ్యే (తలసేమియా మేజర్) అవకాశం ఉందని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి అన్నారు. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5శాతం మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతుండగా, భారతదేశంలో మూడు కోట్ల యాభైలక్షలకు పైగా తలసేమియా బారినపడ్డారని గణాంకాలు చెబుతున్నాయని వత్సవాయి రవి తెలిపారు.

#### తలసేమియా అంటే గ్రీకు భాషలో 'సముద్రం'

తలసేమియా అంటే గ్రీక్ భాషలో సముద్రం అని అర్ధం. ఈ వ్యాధికి గురైన చిన్నారికి జీవితాంతం రక్తం ఎక్కిస్తూనే ఉండాలి. ఈవ్యాధి ముఖ్యం గా రెండు రకాలు. 1. ఆల్ఫా తలసేమియా, 2. బీటా తలసేమియా. తలసేమియా రక్తంపైన తన ప్రభావాన్ని చూపిస్తుంది. శ్వాసతో పీల్చుకునే ఆక్సిజన్ను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకూ హిమోగ్లోబిన్ అందిస్తుంది. తలసేమియా రోగుల్లో శరీరానికి అవసరమైనంత హిమోగ్లోబిన్ ఉత్పత్తి కాదు. ఒకవేళ ఉత్పత్తయినా ఎక్కువకాలం అది నిల్వ ఉండదు. హిమోగ్లోబిన్ నిల్వలు పడిపోయిన ప్రతిసారీ హిమోగ్లోబిన్ని కృత్రిమంగా రక్తం ద్వారా అందించాలి. సకాలంలో అందించకపోతే ప్రాణం పోతుంది.